తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
01 జులై 2025
పేజీలు : 8
Follow :



### మిడ్ మానేరు ముంపు గ్రామాల నిర్వాసితుల
# సమస్యల పరిష్కారానికి కృషి

**గ్రామాల్లో ప్రత్యేక శిబిరం ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తాము**

**బోయినపల్లి మండల నిర్వాసితులతో నిర్వహించిన సమావేశంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**బోయిన్ పల్లి జూన్ 30 (జనంసాక్షి)**
మిడ్ మానేర్ ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా ఇచ్చారు. మిడ్ మానేర్ ప్రాజెక్ట్ బోయినపల్లి మండలంలోని ముంపు గ్రామాలు కొదురుపాక, వరద వెల్లి, నీలోజిపల్లి గ్రామాలకు చెందిన నిర్వాసితులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల వారీగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ ఇండ్లకు పరిహారం, 18 ఏండ్లు నిండిన యువతకు పరిహారం రాలేదని, కమ్యూనిటీ హాళ్లు, ఆలయాలు, ఆర్టీసీ బస్ షెల్టర్, స్కూల్ బిల్డింగ్ పరిహారం రాలేదని ఇతర సమస్యలను ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. మానవతా దృక్పథంతో అందరి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అర్హులందరికీ పరిహారం, మిగితా బెనిఫిట్స్ వచ్చేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. దరఖాస్తులపై మరోసారి అధికారులతో సర్వే చేయిస్తానని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తానని పేర్కొన్నారు. కొదురుపాకలో బుధవారం, వరద వెల్లిలో గురువారం, నీలోజిపల్లిలో శుక్రవారం రెవెన్యూ అధికారులు ప్రత్యేక శిబిరం ద్వారా సమావేశాలు నిర్వహించి, నిర్వాసితుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఆయా గ్రామాల నిర్వాసితులు తమ సమస్యల పై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీవో ఎస్డీసీ రాధాబాయ్, బోయినపల్లి తహసిల్దార్ నారాయణ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కంకణాల మౌనికకు డాక్టరేట్ అవార్డు ప్రదానం..

గోదావరిఖని, జనంసాక్షి :
హైదరాబాద్ సూరవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు యూనివర్సిటీ ఎన్టీఆర్ ఆడిటోరియంలో కంకణాల మౌనిక డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. (ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెచ్ స్ఫూర్తి అకాడమి) ఉత్తమ సేవకురాలుగా సమాజంలో ప్రజా క్షేమమే లక్ష్యంగా ప్రజలకు నిత్యం సేవ చేస్తూ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ..సమాజానికి నీతినిజాయితీగా ప్రజా సేవ చేస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. ఆమె సేవలను గుర్తించి మౌనికకు డాక్టరేట్ అవార్డు ఇచ్చారు. నిత్యం ఏదో ఒక సేవా కార్యక్రమం చేస్తూ.. ప్రజాసేవకే అంకితమైన కంకణాల మౌనికను గౌరవించి స్ఫూర్తి సర్వీస్ సొసైటీ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయనకు మౌనిక ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డుకి సహకరించిన ఎన్జీఓ చిట్యాల దయాకర్, సామాజిక వేత్త, తెలంగాణ ఫ్రీడమ్ ఫైటర్ దేవి లక్ష్మీనర్సయ్యకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.





## అంతర్‌జిల్లా దొంగల ముఠాఅరెస్టు

- 1 2 తులాల బంగారం, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం
- 16 కేసులలో నింధితునిగా ఉన్న బోదాసు మహేష్

**వేములవాడ, జూన్ 30 (జనం సాక్షి):**
పలు జిల్లాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాకు చెందిన బోదాసు మహేష్ అనే వ్యక్తి నిజామాబాద్ జిల్లాకి చెందిన గద్దల స్వప్న,విశాల్ సింగ్ జగిత్యాల జిల్లాకు చెందిన నేరెళ్ల శ్రీనివాస్,నేరెళ్ల రాణి గోత్రాల బాలమణి అను వారితో ఒక ముఠాగా ఏర్పడి రాత్రి వేళల్లో తాళం వేసిన ఇండ్లు లక్ష్యంగా ఆర్మూర్, నిజామాబాద్, వేములవాడ, కొనరావుపేట, బోయినపల్లి ప్రాంతల్లో దొంగతనాలకు పాల్పడుతున్న మూటను వేములవాడ పోలీసులు పట్టుకున్నారు. సోమవారం రోజున వేకువ జామున ఆర్మూర్ పక్కన గల పెరకిట్ ఆర్ టి సి కాలనీలో భోదాసు మహేష్ అనే నిందుతుని ఆధ్వర్యంలో దొంగతనాలకు పాల్పడుతూ దొంగిలించిన సొమ్ముతో జల్సాలకు పాల్పడుతున్న మహేష్ తో సహా ఐదుగురు నిందితులను సాంకేతికత ఆధారంగా

మిగతా 3లో

# మాట తప్పను! మడిమే తిప్పను..!

**రెండవ విడతలో ప్రతి ఒక్కరికి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించే బాధ్యత నాది**

- రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్ ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దే!
- అభివృద్ధి విషయంలో వెనుకడుగు వేసేది లేదు
- పలు సిసి రోడ్లకు ప్రారంభోత్సవం శంకుస్థాపన
- ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసిన ఎమ్మెల్యే విజయ రమణారావు
- ఐతురాజు పల్లి లో 63 లక్షలతో అభివృద్ధి పనులు
- సంవత్సరం న్నార కాలంలోనే ఎంతో అభివృద్ధి చేశాం
- రేషన్ కార్డులు,సన్న బియ్యం గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్,జూన్ 30(జనంసాక్షి) :**
తాను ఎన్నికలకు ముందు గడప గడప కు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఇచ్చినటువంటి హామీల విషయంలో మాట తప్పేది లేదు, మడమ తిప్పేది లేదు అని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని ఐతురాజు పల్లి, భూపతిపూర్, నారాయణరావుపల్లి, సాంబయ్య పల్లి,గొల్లపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు సిసి రోడ్ల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐతురాజు పల్లి గ్రామ పంచాయతీ వద్ద జరిగిన సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామరావు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచి సంవత్సరం నర అవుతున్న ఒక్క ఐతు రాజు పల్లి గ్రామంలోనే దాదాపు 63 లక్షల అభివృద్ధి పనులు చేశానని తెలిపారు. ఈ సందర్భంగా పలు సిసి రోడ్లకు ప్రారంభోత్సవం చేసి, నూతనంగా నిర్మాణం చేయనున్న సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు.

మిగతా 3లో



# మాట తప్పను! మడిమే తిప్పను..!



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నియామక పత్రాలు అందజేయడంతోపాటు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోశారు. ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీలు గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తానని అభివృద్ధిలో ఎట్టి పరిస్థితుల్లో వెనుకడుగు వేసేది లేదని ధీమా వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఇండ్ల మంజూరు కూడా చేయలేదని ధ్వజమెత్తారు. బి ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులను దగా చేసి వారిని నట్టేట ముంచారని, కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద ప్రజల కళ్ళలో ఆనందం చూసే విధంగా ఇందిరమ్మ ఇండ్లతోపాటు, రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ సన్న వడ్లు దండుగని, సన్న వడ్లను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. మహిళా సంఘం భవనం కోసం నిధులు మంజూరు చేసి ప్రారంభోత్సవం చేస్తామన్నారు. అంతేకాకుండా పెండింగ్లో ఉన్న పనులన్నింటినీ వెంటనే చేయాలని ఆదేశించారు. భూపతిపూర్ గ్రామంలో సిసి రోడ్లను ప్రారంభోత్సవం చేసి నూతనంగా ఏర్పాటు చేయనున్న పది లక్షల సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే విజయరమణారావు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గురు పోసి, లబ్ధిదారులకు ఇందిరమ్మ అనుమతి పత్రాలను అందజేశారు. ఇందిరమ్మ ఇండ్లు రాని నిరుపేదలు ఏమాత్రం అధైర్య పడవద్దని రెండో విడతలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి చూపిస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు హామీ ఇచ్చారు. రానున్న రోజులలో మరిన్ని నిధులు మంజూరు చేసి అభివృద్ధి సంక్షేమ పథకాలను చేస్తానని సూచించారు. ఈ సందర్భంగా ఐతు రాజు పల్లి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నేత గుజేటి వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ రాజయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయ రమణా రావును ఘనంగా శాలువాతో సత్కరించారు.

భూపతిపూర్ గ్రామంలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నయ్య, పోచంపల్లి శ్రీనివాస్, బక్కయ్య, మాజీ సర్పంచ్ బల్మూరి వెంకట రమణారావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నారాయణరావుపల్లి గొల్లపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి సిసి రోడ్లకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపన చేశారు. పలు కార్యక్రమాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దామోదర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్, రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న, కాంగ్రెస్ పార్టీ నేతలు అమీరిషెట్టి రాజలింగం గుజేటి వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ రాజయ్య, మార్కెట్ డైరెక్టర్ బక్కయ్య కాంగ్రెస్ నాయకులు చిన్నయ్య, పోచంపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బల్మూరి వెంకటరమణారావు, మాజీ మార్కెట్ చైర్మన్, సాయిరి మహేందర్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ,మాజీ సింగిల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ, న్యాథరి రవీందర్ కొమురవెల్లి చక్రధర్ జూపల్లి తిరుమలరావు గొల్లపల్లి మాజీ సర్పంచ్ బండారి రమేష్,దాసరి సతీష్, నామని రాజిరెడ్డి, మొల్గురి అంజయ్య గౌడ్,ఎంపీడీవో దివ్య దర్శన్ రావు తోపాటు, ప్రత్యేక అధికారి అన్నపురెడ్డి రాకేష్, గ్రామ కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

## మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి

**- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందింది**

**సుల్తానాబాద్,జూన్ 30(జనంసాక్షి) :**
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చక పూర్తిగా వైఫల్యం చెందిందని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వైశ్య భవన్లో జరిగిన కార్యకర్తల సమావేశానికి గుజ్జుల రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని కార్యకర్తలు ప్రజలను చైతన్యం చేయవలసిన అవసరం ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను గ్రామ గ్రామాన ప్రచారం చేయవలసిన అవసరం ఉందన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజల అవసరాలను తీర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ వైపల్యాలపై ప్రతి కార్యకర్త ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్, మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల మల్లేశం, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, బిజెపి నేత లు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కామణి రాజేంద్రప్రసాద్, కొమ్ము తిరుపతి యాదవ్, లంక శంకర్, చిట్టవేణి సదయ్య, వనజ, గజ బీంకర్ పవన్, గుడ్ల వెంకటేష్, కందునూరి కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి గ్రామ ప్రజల రుణం తీర్చుకుంటా

**- నా తమ్ముడు రమేష్ ఏది అడుగుతే అదే చేస్తా..!**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

సుల్తానాబాద్,జూన్ 30(జనంసాక్షి) :
గొల్లపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలరుణం తీర్చుకుంటానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. సోమవారం గొల్లపల్లి గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ గొల్లపల్లి గ్రామం మొట్టమొదటి నుండి నేను ఏ పార్టీలో ఉన్న తనకే ఓట్లు వేసి నా గెలుపుకు కృషి చేశారని, అలాంటి ప్రజల రుణాన్ని నాకు తీర్చుకునే అవకాశం ఇప్పుడు వచ్చిందని, ఎన్ని కోట్లు ఖర్చుపెట్టి అయినా గొల్లపల్లి గ్రామాన్ని సుందర గ్రామంగా, ఆదర్శంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. ఇప్పటివరకు గొల్లపల్లి గ్రామంలో 56 లక్షల అభివృద్ధి పనులు చేశామని, ఇంకా మూడున్నర సంవత్సరాల కాలంలో లక్షలాది రూపాయలతో గొల్లపల్లి గ్రామంలో సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీలు మంచినీటి సౌకర్యంతో పాటు గొల్లపల్లిగ్రామంలో ఏ ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకం వర్తించకపోతే నన్ను అడగాలని సూచించారు. గొల్లపల్లి గ్రామంలో 100% రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా కొత్త రేషన్ కార్డులకు సన్న బియ్యం పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ మహేందర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ జానీ మాజీ సర్పంచ్ బండారి రమేష్ పన్నాల రామన్న రాజలింగం,మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్ మాజీ సర్పంచ్ సత్యనారాయణ, ప్రత్యేక అధికారిఅన్నపురెడ్డిరాకేష్,తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా నిర్మాణం చేసిన సిసి రోడ్డును ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు.



# మీడియాపై దాడి చేయడం హేయమైన చర్య

**వేములవాడ, జూన్ 30 (జనంసాక్షి):**
మీడియాపై దాడి చేయడం హేయమైన చర్య అని వేములవాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. హైదరాబాద్ లోని మాహటీవీ ఆఫీస్ పై ఇటీవల కొంతమంది దుండగులు దాడి చేయడం పై రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రెస్ క్లబ్ (ఐజేయు) అధ్వర్యంలో నిరసనలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ భవనం నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్యాయాన్ని ప్రశ్నిస్తూ సామాన్యులకు అండగా ఉంటున్న మీడియా పై దాడులు చేయడం సరైనది కాదన్నారు. మీడియా ను భయపెట్టి, భయభ్రాంతులకు గురి చేసి దాడులు చేస్తే సహించలేదని హెచ్చరించారు. రాజకీయ ముసుగులో దాడి చేసిన వారి పై కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్లో మీడియా పై దాడులు జరుగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు అమలు చేయాలని కోరారు.



ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మణ్, జిల్లా దాడుల కమిటీ అధ్యక్షులు కొక్కుల శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు తాళ్లపల్లి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి నూగూరీ మహేష్, కోశాధికారి మద్దిరాల నరేష్ ,సహాయ కార్యదర్శి దూలం సంపత్, విలేకరులు మ్యాన శ్రీనివాస్, బాబు యాదవ్, జనార్ధన్ , పంపరీ శంకర్, ప్రవీణ్, బుజ్జన్న, రాపెల్లి శ్రీనివాస్,రఘు, ఉల్లెందుల మల్లేశం, గొంగళ్ళ రవికుమార్, తూపూ కారిశ్రీనివాస్, గుడిసె కిషన్, రవి, సాయి,దేవేందర్ ,కలీం పాషా, నామాల శ్రీనివాస్, దొంతుల రమేష్, ఎలగందుల నగేష్ తోపాటు తదితరులు ఉన్నారు.

## అంతర్‌జిల్లా దొంగల ముఠాఅరెస్టు

తిప్పపూర్ బస్టాండ్ ప్రాతంలో అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 12 తులాల బంగారం,ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకోని సోమవారం రోజు రిమాండ్ కి తరలించారు. వరుస దొంగతనాలు చెక్ పెట్టి నింధితులను పట్టుకోవడంలో కృషి చేసిన వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్.ఐ లు అనిల్ కుమార్, వెంకట్రాజం, సిబ్బంది గోపాల్, పంతులు, లత, సాహెబ్ హుస్సేన్, దేవేందర్, సంయుద్దీన్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ట్రాఫిక్స్ రూల్స్ పాటించకుంటే చట్టపరమైన చర్యలు తప్పవు

## ఎస్ఐ కే రాహుల్ రెడ్డి

**ఎల్లారెడ్డిపేట,జూన్ 30,(జనంసాక్షి):**
వాహనదారులు ట్రాఫిక్స్ రూల్స్ పాటించాలని, రూల్స్ పాటించని వాహనదారులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ కే రాహుల్‌రెడ్డి హెచ్చరించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి గ్రామశివారులో ఎస్ఐ కే. రాహుల్‌రెడ్డి సోమవారం పోలీస్ సిబ్బందితో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ వాహన తనిఖీలో ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా వారిని పట్టుకొని కేసు నమోదు చేశారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్స్ రూల్స్ పాటించాలని, విధిగా హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ కలిగి ఉండాలని, ముగ్గురు ద్విచక్ర వాహనాలపై వెళ్లరాదని, మైనర్లకు ద్విచక్రవాహనాలు ఇవ్వరాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, రోడ్డు ప్రమాదాలకు గురై కుటుంబ సభ్యులకు నష్టం చేయవద్దని వాహనదారులకు ఎస్ఐ రాహుల్ రెడ్డి సూచించారు.



### భవానీపేట్‌లో అదనపు

## గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**బోధన్, జూన్ 30 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం భవానిపేట్ గ్రామంలో రుద్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు నవీన్ తన సొంత నిధులతో నిర్మించిన అదనపు గదులను సోమవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఇటీవల గ్రామంలో మూతబడ్డ ప్రభుత్వ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారులు, గ్రామస్తుల చొరవతో తిరిగి ప్రారంభించడం జరిగింది. ఈ మేరకు రుద్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు నవీన్ స్వంత గ్రామం కావడంతో ప్రభుత్వ పాఠశాలలో 4 అదనపు గదులను తన సొంత నిధులతో నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నవీన్‌ను అభినందించారు. అదనపు గదులను ప్రారంభించిన అనంతరం విద్యార్థులతో ఎమ్మెల్యే కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హాందాన్, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, బోధన్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యగ్నేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాధర్, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### సొంతింటి కలను నెరవేరుస్తున్న

## ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది

- పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు యేముల పుష్పలత



**హుజూరాబాద్, జూన్ 30 (జనంసాక్షి) :** ఎంతో కాలంగా సొంతింటి కోసం కలలుగంటున్న నిరుపేదల ఇంటి కలను నెరవేరుస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు యేముల పుష్పలత అన్నారు. హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని 13, 15వార్డులలో ఇందిరమ్మ లబ్దిదారులకు వార్డు అధికారులు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను సోమవారం అందజేసి ఇంటి నిర్మాణానికి ముగ్గులు పోశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తున్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహాజ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు జరుగుతున్నాయన్నారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లను నిర్మిస్తూ పేదల సొంతింటి కలను నెంవేరుస్తూ వారి కళ్లలో ఆనందం చూస్తున్నామన్నారు. నిరుపేదల అభ్యున్నతి కోసం పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు శేఖరయ్య, సురేష్బాబు, రాము, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి సందమల్ల బాబు, యువజన కాంగ్రెస్ నాయకులు సందమల్ల నరేష్, వార్డు అధ్యక్షులు కోడెం నర్సింగ్, నాయకులు ఉప్పు శ్రీనివాస్, వేణు, మోరే తిరుపతి, బత్తిని రవీందర్ గౌడ్, మొగిలి, వంశీ, పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్

- 9న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను సింగరేణిలో జయప్రదం చేయండి
- సింగరేణి జేఏసీ సంఘాల నాయకులు



**గోదావరిఖని,జూన్ 30 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ జూలై 9 న జరిగే దేశ వ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయాలని సింగరేణి జేఏసీ సం ఘాలైన ఏఐటియుసి, ఐఎన్టీయుసి, సిఐటియు టిబిజికేఎస్ మరియు ఐఎ ఫ్టీయు సంఘాల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, ఎస్.నర్సింహా రెడ్డి, తుమ్మల రాజారెడ్డి, మాదాసు రాంమూర్తి, కే.విశ్వనాథ్‌లు కార్మికుల ను కోరారు. సోమవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్ప డుతుందని వారు ఆరోపించారు. ముఖ్యంగా దేశంలో బ్రిటీష్ వారి పాలన లో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి అమలు చేయాలని చూస్తుందని వారు విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్‌లు ఒక వేళ సింగరేణి లో అమలు చేస్తే, హక్కులకు భంగం కలిగి, కార్మికులకు తీరని నష్టం జరుగుతుందని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న కొత్త లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని, బొగ్గు గనుల వేలం ఆపి కోల్ ఇండియా, సింగరేణి సంస్థకు కేటాయించాలని, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం, ప్రైవేటీకరణ విధానాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, ఫెడరేషన్‌లు మార్చి 18 న న్యూఢిల్లీలో సమావేశమై మే 20 న దేశ వ్యాప్తంగా ఒక రోజు టోకెన్ సమ్మె చేయాలని పిలుపునిచ్చాయని, కాని దేశంలో యుద్ధ పరిస్థితుల దృష్ట్యా, దేశ రక్షణ ముఖ్యం కాబట్టి, ఇట్టి సమ్మె ను వాయిదా వేసి, తిరిగి జూలై 9 న దేశ వ్యాప్తంగా సమ్మె చేయాలని పిలుపునివ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. నాలుగు లేబర్ కోడ్‌ల అమలు ను ఉపసంహరించుకోవాలని, దేశ వ్యాప్తంగా కార్మిక వర్గం ఆందోళన చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పెడ చెవిన పెడుతుందని వారు విమర్శించారు. కనుక 44 కార్మిక చట్టాలను యథావిధిగా అమలు చేయాలని, నాలుగు కొత్త లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి లో కూడా జూలై 9 న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని వారు కార్మిక వర్గాన్ని కోరారు. ఇంకా ఈ సమావేశంలో జేఏసీ సంఘాల నాయకులు కే.స్వామి, పి.ధర్మపురి, మెండె శ్రీనివాస్, పర్లపెల్లి రవి పాల్గొన్నారు.

### వైద్య కళాశాలలో మౌలిక

## వసతుల కల్పనపై నివేదిక

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- గోదావరిఖని జనరల్ ఆసుపత్రి మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్



**గోదావరిఖని,జూన్ 30 (జనంసాక్షి) :** వైద్య కళాశాలలో మౌలిక వసతుల కల్పనపై నివేదిక పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గోదావరిఖని జనరల్ ఆసుపత్రి , వైద్య కళాశాలను వైద్య సంచాలకులు శివరాం ప్రసాద్, టీఎస్ఎంఐడీసీ ఈఈ విశ్వ ప్రసాద్‌తో కలిసి హాస్పిటల్ మరియు వైద్య కళాశాల ను పరిశీలించి అనంతరం కళాశాలలో నిర్వహించిన జిజిహెచ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వైద్య కళాశాల, టీచింగ్ ఆసుపత్రులలో మౌలిక వసతుల , ఫ్యాకల్టీ వివరాల పై రాష్ట్ర ప్రభుత్వం నివేదిక తయారు చేసేందుకు ప్రత్యేక కమిటీ రూపొందించిందని అన్నారు. జాతీయ వైద్య కౌన్సిల్ నియమించిన రాష్ట్ర వైద్య బృందం పర్యటించి నివేదిక తయారు చేసిందని అన్నారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్ కమిటీ సభ్యులు, డాక్టర్ రాజు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

### పదవి విరమణ పొందిన

## ఎంపీవోకు ఘన సన్మానం



**ముత్తారం జూన్ 30(జనంసాక్షి ) :** ఉద్యోగ వృత్తిలో పదవీ విరమణలు ప్రతి ఒక్కరికి సాధారణంగా వచ్చేవే అని జిల్లా పంచాయితీ అధికారి వీరబుచ్చయ్యఅన్నారు. పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ఎంపీఓగా సుధాటి గోవర్ధన్ బాధ్యతలు నిర్వహిస్తు సోమవారం రోజున పదవీ విరమణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముత్తారం ఎంపీడీఓ సురేష్ ఆధ్వర్యంలో మండల అభివృద్ధి కార్యాలయంలోని సమావేశ మందిరంలో వీడ్కోల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా పంచాయతీ అధికారి విరాబుచ్చాయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిపఓ మాట్లాడుతూ. పదవీ విరమణ వయసుకు కానీ వృత్తికే కాదని అన్నారు. ఎంపీడఓ మాట్లాడుతూ ఇన్ని రోజులు బాధ్యతలు స్వీకరించడంలో విధులను అందరి సహకారంతో నిర్వహించానని తోటి ఉద్యోగులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మాట్లాడుతూ. ఎంపీడఓగా మండలంలో సుపరిచితంగా ఉంటూ అందరికి అందుబాటులో ఉంటూ సమస్యలు కోసం ఎల్లవేళలా కృషి చేశారని, మండలానికి తను చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఎంపీఓ దంపతులను ముత్తారం, కాల్వ శ్రీరాంపూర్ మండల నాయకులు, అధికారులు సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో డిఎల్ పి ఓ సతీష్, డి ఎల్ పి వో వేణుగోపాల్ ఎంపీడీఓ సంఘం అధ్యక్షుడు దివ్యదర్శన, ఎంపీవో సంఘం అధ్యక్షుడు అనిల్ రెడ్డి,ఎంపీడీవో రాంమోహన్ పాలకుర్తి,ఎంపీడీవో సురేష్, కార్యదర్శులు జిల్లా సిబ్బంది, మండల సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న పొందను రికవరీ చేసి బాధితులకు అందజేసిన సీఐ కరుణాకర్



**హుజూరాబాద్, జూన్ 30 ( జనంసాక్షి) :** హుజూరాబాద్ పరిసర ప్రాంతాల ప్రజలు పోగొట్టుకున్న ఫోన్లను సోమవారం పట్టణ పీఎస్లో సీఐ కరుణాకర్ బాధితులకు అందజేశారు. ఇటీవల కొందరు బాధితులు ఫోన్లు పోగొట్టుకొగా సిఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి ఫోన్లను లొకేషన్ ట్రేస్ చేసి రికవరీ చేసినట్లు తెలిపారు. సుమారు లక్ష రూపాయల విలువ గల ఐదు సెల్‌ఫోన్లను బాధితులకు అప్పగించామని సీఐ కరుణాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎవరైనా తమ సెల్ ఫోన్ పోగొట్టు కున్నట్లయితే అట్టి ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్లో నమోదు చేసుకుంటే ఫోన్ ట్రేస్ చేసి తిరిగి పొందే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరికైనా విలువైన వస్తువులు, సెల్ఫోన్లు దొరికితే పోలీస్ స్టేషన్లో అప్పగించాలని సూచించారు. అలా దొరికిన వస్తువులు తమ వద్ద ఉంచుకోవడం నేరమని సీఐ కరుణాకర్ వివరించారు. పోగొట్టుకున్న తమ ఫోన్లను రివకరీ చేసి అందజేసిన సీఐ కరుణాకర్, పోలీసులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

❍ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

❍ ధర్మారం మండలంలోని నంది మేడారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన మంత్రి





**ధర్మారం,జూన్ 30(జనంసాక్షి) :** అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.సోమవారం ధర్మారం మండలంలోని నంది మేడారం లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిరాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,లి ఏసిడిపి నిధులు సరిపోని పక్షంలో నంది మేడారం గ్రామంలో అభివృద్ధి పనులకు కలెక్టరేట్ నిధుల నుంచి 3 కోట్ల కలెక్టర్ మంజూరు చేశారని అన్నారు. కోటి 30 లక్షల రూపాయలను నంది మేడారం గ్రామంలో అభివృద్ధి పనులకు కేటాయించామని అన్నారు.నంది మేడారం గ్రామంలో 261 విద్యుత్ పోల్స్ తరలింపు కోసం 26 లక్షల రూపాయలు మంజూరు చేసామని అన్నారు. 80 లక్షల రూపాయల విలువ గల అంతర్గత సిసి రోడ్లు వేసుకున్నామని, మేడారం నుంచి కట్కెనపల్లి, కోర్టు వరకు సీసీ రోడ్డు పనులు నెల రోజులలో మంజూరు చేస్తామని అన్నారు.నంది మేడారం గ్రామంలో అర్హులైన 80 మంది నిరుపేదలకు మొదటి విడత కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ఇంకా ఎవరైనా అర్హులు ఉన్న తప్పనిసరిగా ఇండ్లు మంజూరు అవుతాయని, ఎవరు బాధపడాల్సిన అవసరం లేదని అన్నారు. స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వ ఇంటి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసే ఆలోచన చేస్తున్నామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళా సంఘాల ద్వారా బస్సు కొనుగోలు చేసి ఆర్టీసీ కు అద్దె కు పెట్టడం జరిగిందని, దీనివల్ల ప్రతి నెల 46 వేల రూపాయల ఆదాయం లభిస్తుందని అన్నారు. పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి .గంగయ్య , పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లింగమూర్తి, ధర్మారం తహసిల్దార్,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

✧ అదనపు కలెక్టర్ డి.వేణు

**పెద్దపల్లి,జూన్ 30(జనంసాక్షి) :** ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు.ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు.పెద్దపల్లి మండలం పెద్ద బొంకూరు గ్రామానికి చెందిన రమేష్ తనకు గ్రామ శివారు లో మొత్తం 2 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, దీనికి పట్టా పుస్తకం సైతం ఉందని, రైతు బంధు పథకం అమలు కావడం లేదని, తనకు రైతు బంధు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా వ్యవసాయ అధికారిక రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.రామగుండం మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన వేల్పుల అనూష తమకు అర్హతలు ఉన్నప్పటికీ గృహ జ్యోతి పథకం అమలు కావడంలేదని, గృహ జ్యోతి పథకం అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్ఈ విద్యుత్ శాఖ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.పెద్దపెల్లి పట్టణంలోని తాజ్ కాలనీ రోడ్డు కు చెందిన అస్మిత్ జహన్ తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



### ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను వేడుకున్న నిరుపేద కుటుంబం

**సుల్తానాబాద్,జూన్ 30(జనంసాక్షి) :** తమకు ఇల్లు లేదని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని మండలంలోని నారాయణరావుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం తాడిచర్ల శారద సంపత్ ఎమ్మెల్యే విజయరమణారావును వేడుకున్నారు. అర్హు లకు కాదని అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాకపోతే ఆత్మహత్య చేసుకుంటానని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిరుపేద కుటుంబానికి చెందిన మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ తో పాటు ఎమ్మెల్యే విజయరమణారావును వేడుకున్నారు.

### అమ్మ పరివార్ నిరుపేద కుటుంబానికి చేయూత..

**గోదావరిఖని, జనంసాక్షి :** అమ్మపరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించే గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా, కటుకూరి అద్వైత ప్రణవ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వారి యొక్క అమ్మమ్మతాతయ్య చిట్టేటి సునీత-శ్రీనివాస్‌రెడ్డి తల్లిదండ్రులు సుప్రియ-ఆదర్శ్‌రెడ్డి కలిసి మల్లారపు పోషమల్లు అనే నిరుపేద కుటుంబానికి 25కిలోల రైస్‌బాగ్,రూ.2500 కిరాణా సామాగ్రిని వారు అందజేశారు.ఈ సందర్భంగా అమ్మ పరివార నిర్వాహకులు నాగరాజు మాట్లాడుతూ అమ్మ పరివార్ నిర్వహించే గిఫ్ట్ స్మైల్ కార్యక్రమానికి, వారి మద్దతును అందజేసి ఒక కుటుంబంలో సంతోషాన్ని నింపినందుకు దాతలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు మంద నాగరాజు, కరణ్, అమ్మ పరివార్ దాత మీసాల సతీష్ కుమార్, విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన టైపిస్టు మసూద్

✧జిల్లా ఇంచార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్

✧ టైపిస్టు మసూద్ కు ఘన సన్మానం

**పెద్దపల్లి,జూన్ 30(జనంసాక్షి) :** జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో టైపిస్టు గా పని చేస్తున్న ఎం.డి మసూద్ నేడు సోమవారం 61 సంవత్సరాల వయస్సు నిండిన నేపథ్యంలో పదవి విరమణ పొందారని జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ తెలిపారు.సోమవారం జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని డి.పి.ఆర్.ఓ కార్యాలయంలో పదవి విరమణ పొందుతున్న టైపిస్టు మసూద్ కు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ మాట్లాడుతూ, లి గత 29 సంవత్సరాలుగా పెద్దపల్లి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖలో ఎం.డి. మసూద్ తన సేవలను నిర్విరామంగా అందించి నేడు పదవి విరమణ పొందుతు న్నారని తెలిపారు.పదవి విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు. 29 సంవత్సరాల పాటు ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని అన్నారు.జీవితంలో ఒక ముఖ్యమైన భాగం ముగిసి, మరో అంకానికి ప్రారంభం అవుతుందని అన్నారు.ప్రజలకు వివిధ దశలలో దశాబ్దాల పాటు సేవలు అందించిన ఎం.డి. మసూద్, వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఉండా లని, మిగిలిన జీవితం ప్రశాంతంగా గడవా లని కోరుకుంటున్నట్లు ఇంచార్జి డి.పి.ఆర్.ఓ తెలిపారు. దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొం దుతున్న ఎం.డి. మసూద్, వారి కుటుంబ సభ్యులకు ఇంచార్జి డి.పి.ఆర్.ఓ కృతజ్ఞతలు తెలియజేశారు. పదవి విరమణ పొందుతున్న ఎం.డి. మసూద్ మాట్లాడుతూ, టైపిస్ట్ గా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో సేవలు అందించడంలో తనకు సహకరిం చిన అధికారులకు, సిబ్బంది, పాత్రికేయు లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పదవి విరమణ పొందిన టైపిస్టు ఎం.డి. మసూద్ కు పౌరసంబంధాల అధికారి కార్యాలయ సిబ్బంది, బంధుమిత్రులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డి.పిఆర్.ఓ స్టాఫ్ ,బంధు మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవకు ప్రశంస పురస్కారం

**పెద్దపల్లి,జూన్ 30(జనంసాక్షి) :** పెద్దపల్లి:లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పూదరి దత్తాగౌడ్ చేసిన ఉత్తమ సేవలకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జి గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు ప్రశంస పురస్కారం అందజేశారు.ఆదివారం రాత్రి మంచిర్యాల లోని వి స్క్వేర్ బాంకెట్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో దత్తాగౌడ్ కు అరుదైన గౌరవం దక్కింది.2024-25 లయనిస్టిక్ సంవత్సరానికి గాను ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్ జిల్లాలనుండి 2258 మంది పేద ప్రజలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి వారి కళ్ళలో వెలుగులు నింపారని,ఉచిత రవాణా భోజన వసతులు కల్పించారని గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు కొనియాడారు.లయన్స్ క్లబ్ విజన్ కేర్ కు మధుమేహం పరీక్షలు మరియు మానవతావాది సేవలలో ఉత్తమ ప్రశంస పురస్కారం లభించింది.సేవా కార్యక్రమాల్లో సహకరించిన చల్మెడ ఆనందరావు ఆసుపత్రి నేత్రవైద్య విభాగాధిపతి డా.రఘు,చిదుర సురేష్,కట్కూరి సత్యనారాయణ,మదర్ ఖాన్,సయ్యద్ ఇలియాజ్,అబ్దుల్ వాసే,ఆకుల మల్లేష్,అయిలి మారుతి,ముబీన్,నిఖిల్,లావణ్య కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప గవర్నర్ లు లయన్ సింహారాజు కోదండరాములు,మోర భద్రేశం పాల్గొన్నారు.



### వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృత సమావేశంలో

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు



**మంథని, జూన్ 30 (జనంసాక్షి) :** హన్మకొండలో కొడెం కన్వెన్షన్ హాల్‌లో వరం గల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.ఆర్ దిలీప్ రాజు ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా పశ్చిమ నియోజ కవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు , టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు, రాష్ట్ర యువ జన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి హాజరై విత్ ఐవైసీ యాప్, స్థానిక సంస్థ ఎన్నికలు, పలు అంశాలపై యువజన కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు



**సిరిసిల్ల టౌన్ జూన్ 30 (జనంసాక్షి) :** సిరిసిల్లలోని నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వస్థ్ కార్యక్రమం వైద్యులు 126 మంది విద్యార్థులను పరీక్షించి అవసరమగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం. వాసాల హరిప్రసాద్,నందిని,ప్రవళిక, చందన,కరుణ పాల్గొన్నారు.

## మైనర్లకు బండి నడిపితే చర్యలు తప్పవు



**గంభరావుపేట జూన్ 30 (జనంసాక్షి):** మండల కేంద్రంలో డ్రైవింగ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు, ఎస్సై రమాకాంత్ మాట్లాడుతూ మైనర్ బండి నడిపితే చట్టరీత్య కేసులు నమోదు చేస్తామని, తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు, ఇకనుండి మైనర్లకు బైకును ఇవ్వొద్దని సూచించారు, ఒకవేళ నడిపితే వారిపై కేసులు నమోదు చేస్తామని రమాకాంత్ హెచ్చరించారు.

## వరుసగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు



**మంథని, జూన్ 30(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాకమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా సాన రామకృష్ణారెడ్డి వరుసగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామ పరిధిలోగల ఆదర్శనగర్ సానా గార్డెన్ లో సోమవారం జరిగిన ఎన్నికలకు 320 జి. డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ శ్రీనివాస్ రావు, జోన్ చైర్ పర్సన్ జి.సునీత ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ప్రధాన కార్యదర్శిగా నల్లవెల్లి శంకర్, కోశాధికారిగా డాక్టర్ పి విజయ్ కుమార్ నియమితులయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా ఇనగంటి భాస్కరరావు, బోనాల వెంకటస్వామి, క్లబ్ సర్వీస్ చైర్మన్గా మచ్చగిరి రాము, క్లబ్బు సభ్యత్వ చైర్మన్గా సిహెచ్ లింగమూర్తి, క్లబ్ మార్కెట్ చైర్ మెన్ గా జబ్బార్ ఖాన్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ గా కోలేటి మారుతి, బండ సాయి శంకర్, తిమ్మరాజు శరత్ కుమార్, క్లబ్ అడ్మినిస్ట్రేషన్ చైర్మన్ గా కోలేటి చంద్రశేఖర్, క్లబ్బు ఎల్ సి ఎఫ్ చైర్ పర్సన్ గా చొప్పరి సంతోష్ ఎన్నికయ్యారు. నూతనంగా నియమితులైన అధ్యక్ష కార్యదర్శులతో పాటు కోశాధికారి లను, సభ్యులు ఘనంగా సన్మానించారు.

# మానసిక సమస్యలపై నిర్లక్ష్యం చేయకూడదు

- సైకాలజిస్ట్ డాక్టర్ పున్నం చందర్

**సిరిసిల్ల టౌన్ 30(జనంసాక్షి) :** సిరిసిల్లచేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్, ప్రభుత్వ సాధారణ వైద్యశాల ద్వారా ప్రగతి నగర్‌లోని కార్మికులకు ప్రముఖ సైకాలజిస్ట్ కె. పున్నం చందర్ కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పున్నంచందర్ మాట్లాడుతూ మానసిక సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దని,కార్మికులలో నిద్ర సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, నిద్రలేమి వల్ల అనేక మానసిక సమస్యలు, శారీరక అనారోగ్యాలు వస్తాయన్నారు. జీవన శైలి వ్యాధులు బ్లడ్ ప్రెషర్, డయాబెటిస్, క్యాన్సర్స్ , ఆత్మహత్య ఆలోచనలు ఎక్కుగా ఉంటున్నాయని, ప్రతికూల ఆలోచనల్ని విడనాడి అనుకూల దృక్పథాన్ని అలవర్చుకోవడం ద్వారా, చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా అనేక జీవన శైలి వ్యాధుల బారి నుండి బయట పడవచ్చని అన్నారు. కార్మికుల కుటుంబాల్లో భార్యాభర్తల మధ్య వివాదాలు ఎక్కువగా ఉన్నాయని మైండ్ కేర్ సెంటర్ ద్వారా ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికులు పొదుపు చేయడం అలవర్చుకోవాలన్నారు. సిరిసిల్ల ప్రభుత్వ వైద్యశాలలో శారీరక, మానసిక ఆరోగ్య వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ సిబ్బంది కొండఉమ, రాపెల్లిలత, బూర శ్రీమతి, కార్మికులు పాల్గొన్నారు.



# రాజుపేట గ్రామంలో క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు

**గంభీరావుపేట జూన్ 30 (జనంసాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని గ్రామం రాజుపేట పి హెచ్ ఆర్ సి, లింగన్నపేట వారు క్షయ వ్యాధి అవగాహన పై టి.బి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డా. వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ గ్రామం రాజుపేట ఉప ఆరోగ్య కేంద్రలో నిర్వహించారు. టి.బి సూపర్వైజర్ మహిపాల్, మాట్లాడుతూ ఇందులో షుగర్, క్యాన్సర్, బీపీ, దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉన్నాయని, క్షయ లక్షణాలు .రెండు వారాలు మించి దగ్గు,జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం .వున్న వారు తేమడ పరీక్షలు చేయించుకోవాల్సింది గా సూచించారు, టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో 75 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేశామని 17 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కి పంపించమన్నారు. 19 మంది సింటమేటిక్ వాళ్ళని ఎక్స్రేకి సిరిసిల్ల మెడికల్ కాలేజ్ రేడియాలజీ ల్యాబ్ కి రెఫర్ చేసామని అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు అలాగే నిక్ష్యయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తుతులకు నెలకి 1000/- రూ. పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లో డా. వేణుగోపాల్ రెడ్డి , పిహెచ్ఓ, రమేష్, టి.బి సూపర్వైజర్ మహిపాల్, టిబి నోడల్ అమరావతి, వనజ, హేమ, , భారతి, కవిత, భారతి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



### యూజీసీ నుండి 2(యాఫ్) గుర్తింపు

## పొందిన క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాల



**ఆర్మూర్ జూన్ 30 ( జనంసాక్షి):** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలకు 2(యాఫ్) గుర్తింపును ప్రకటించింది. సాధా రణంగా నాక్ నుండి గ్రేడ్ పొందిన కళాశాలలు అటానమస్ హెూదాకు అర్హత కలిగి ఉంటాయి. ఈ ప్రక్రియలో మొదటగా 2(యాఫ్) గుర్తింపు, అనంతరం అటానమస్ హెూదా, 12(బి) గుర్తింపు ఇవ్వడం జరుగుతుంది. ఈ గుర్తింపు వల్ల కళాశాల నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, అందిస్తున్న కోర్సులకు యూనివర్సిటీ హెూదా కలిగి ఉందని అర్థం. త్వరలోనే క్షత్రియ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌కు యుజిసి నుండి 12(బి) గుర్తింపు, అటానమస్ హెూదా లభించే విధంగా కృషి చేస్తున్నామని కళాశాల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్, సెక్రటరీ శ్రీ అల్జాపూర్ దేవేందర్ తెలియజేశారు. యుజిసి 2( యాఫ్) గుర్తింపు లభించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్, విభా గాలాధిపతులు,బోధనా, బోధ్నేతర సిబ్బంది, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ గుర్తింపు ద్వారా ఆర్మూర్ పట్టణానికి, అలాగే నిజామాబాద్ జిల్లా ఇంజినీరింగ్ విద్యా రంగా నికి విశిష్ట గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. తద్వారా గ్రామీణ ప్రాంతా ల్లోని పేద విద్యార్థులు,ఉత్తర తెలంగాణ ప్రాంత యువతకు మెరుగైన విద్యా సేవలు అందే అవకాశం ఉందన్నారు.

### బిఆర్ అంబేద్కర్ ఉచిత విద్యలో కళదార స్కూల్ విద్యార్థి



**కథలాపూర్ జూన్ 30 (జనంసాక్షి) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు కల్పించిన ఆర్టికల్ 12(1) (సి) ప్రకారం నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు కార్పొరేట్ విద్యా సంస్థల్లో ప్రతి సంవత్సరం 25% ఉచిత విద్య మరియు హాస్టల్ రవాణా సౌకర్యం ఇవ్వాలని నిబద్ధతతో ఈరోజు నల్ల. నిపున్ గ్రామం దూలూరు గారికి కళాధర పబ్లిక్ స్కూల్ కథలాపూర్‌లో బిఎస్ఎఫ్ఐ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నల్ల వర్ధన్ అలాగే జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎర్రోళ్ల వినీత్, గ్రేటర్ హైదరాబాద్ హాస్టల్స్ ప్రెసిడెంట్ మొలిగే శ్రీశాంత్, మండల నాయకులు మొలిగే విక్రమ్ శశిధర్ ప్రోత్బలంతో 3వ తరగతి నుండి 10 వ క్లాస్ వరకు ఉచిత విద్య ంరవాణా సౌకర్యం తో పాటు ఉచిత అడ్మిషన్ కల్పించడం జరిగింది.

### హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ స్థలాన్ని

## పరిశీలించిన ఇరిగేషన్ ఈఈ



**మంథని,జూన్ 30 (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని లో నిర్వహించిన అభివృద్ధి పనులకు సంబంధించిన అధికారుల సమీక్ష సమావేశలో ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని పట్టణ బోయిన్ పేట - గంగాపురి వద్ద బోక్కల వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ స్థలంను స్థానిక నాయకులతో పాటు ఇరిగేషన్ ఈఈ బలరామయ్య సోమవారం పరిశీలించారు. గతంలో ఈ బ్రిడ్జి బొక్కల వాగుపై కూచిరాజ్ పల్లి వద్ద ప్రతిపాదించగా, ఆర్.ఆండ్ బి శాఖ ఆధ్వర్యన 9.6 కిలోమీటర్ల శ్రీపాద బైపాస్ ఫోర్లేన్ రహదారి 160 కోట్ల రూపాయలతో చేపడుతున్న కారణంగా,ఈ బ్రిడ్జి నిర్మాణ స్థలం స్థానికుల సూచన మేరకు మార్పు చేయాలని మంత్రి శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించిన తరుణంలో క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి,నిర్మాణం చేయనున్నట్లు ఇఇ బలరామయ్య తెలిపారు. ఎఇఇ నిఖిల్, అధికారులతో పాటు కాంగ్రేస్ నాయకులు శశిభూషణ్ కాచె, ముస్కుల సురేందర్ రెడ్డి, పోలు శివ, ఉప్పట్ల శ్రీనివాస్, నక్క శంకర్,గుండ రాజు, పర్శవేన మోహన్ పాల్గొన్నారు.

### ప్రజా ప్రభుత్వంలో కల నెరవేరిన ఇందిరమ్మ ఇల్లుతో



**కథలాపూర్,జూన్ 30,(జనంసాక్షి) :** కథలాపూర్ మండలంలోని భూషణరావు పేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ముగ్గులు పోయడం జరిగింది. ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ ఇంద్రమ్మ ఇల్లు రావడం ప్రజలు చాలా సంతోషకరంగా ఉందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ కూన అశోకు గ్రామ శాఖ అధ్యక్షుడు తలారి మోహన్ గ్రామ కార్యదర్శి ఎండి గఫూర్ పాల్గొనడం జరిగింది.

## ఉద్యోగ విరమణ



**ముస్తాబాద్ జూన్ 30 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం ఆవునూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయునిగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి 30 సంవత్సరాలు ఉపాధ్యాయుని వృత్తిలో ఉండి పిల్లలను తీపి దిద్దిన ప్రధానోపాధ్యాయుడు కవి రచయిత మద్దికుంట లక్ష్మణ్ ఉద్యోగ విరమణ మహాత్సవానికి ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు విద్యార్థులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ చేసినటువంటి సేవలను గుర్తు చేసుకుంటూ నాయకులు సన్మానించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సౌల క్రాంతి, డైరెక్టర్ సతీష్ చంద్రరావు, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు నక్క దాసరి రవి, అంకని భాను, పంచాయతి కార్యదర్శి, విద్యా కమిటీ చైర్మన్‌లు పాల్గొన్నారు.

### లోయర్ మానేరు డ్యామ్‌లో గల్లంతయిన
## మత్స్య కార్మికుడు మృతదేహం లభ్యం



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జూన్ 30 (జనంసాక్షి) :** లోయర్ మానేరు డ్యామ్ లో ఆదివారం చేపలు పట్టడానికి వెళ్లిన గన్నేరువరం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన మత్స్య కార్మికుడు గువ్వ రవి గల్లంతయ్యాడు. అతని మృతదేహం సోమవారం లభ్యమైంది. మృతదేహాన్ని మత్స్య కార్మికులు తెప్పపై ఒడ్డుకు తరలించారు. మృత దేహం లభ్యంతో కుటుంబ సభ్యుల రోదనలతో శోకసముద్రంలో మునిగిపోయారు.

### నవోదయలో ఆరో తరగతి
## ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూన్ 30 (జనంసాక్షి) :** జవహర్ నవోదయ విద్యాలయంలో 2026-27వ విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నవోదయ అధికారిక వెబ్సైట్లో జులై 29లోపు దరఖాస్తు చేసుకోవాలని అయన పేర్కొన్నారు. తల్లిదండ్రులకు ఏదైనా సందేహాలు ఉన్నట్లయితే నవోదయ ప్రిన్సిపాల్ 6301761447ను సంప్రదించాలన్నారు.

### బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షునికి
## శుభాకాంక్షలు తెలిపిన సునీల్ రెడ్డి



**మంథని,జూన్ 30 (జనంసాక్షి) :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని ఎన్నిక నామినేషన్ పక్రియ పూర్తి అయి, ఏకగ్రీవంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎనికైనా రామచంద్ర రావ్‌ని పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరుముల్ల పోచంలు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజా



**మల్లాపూర్, జూన్30 (జనంసాక్షి) :** మండల కేంద్రం మల్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ముగ్గు కార్యక్రమానికి పాల్గొన్నజు వ్వాడి కృష్ణా రావు హాజరైనారుల బ్ధిదారులతో మీరు త్వరగా పూర్తి చేయాలని వారికి సకా లంలో బిల్లు చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కా ర్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు జలపతి రెడ్డి , పుంద్ర శ్రీనివాసరెడ్డి, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు కోటగిరి ఆనందు, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, రామ లక్ష్మణ్, రాజేశం, మోహన్ రెడ్డి, మిట్టపల్లి జీవన్, చంద్రశేఖర్, మల్లయ్య పల్లి రాజ ము సిరిపురం రవీందర్, గొట్టి పడతా రమేష్, కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతితులు పాల్గొన్నారు.

# చట్టబద్ధత లేని పసుపు బోర్డు మాకెందుకు?

- ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో జూన్ 30 (జనంసాక్షి) :** చట్టబద్ధత లేని పసుపు బోర్డు మాకెందుకని, దానినే మూడుసార్లు ప్రారంభించిన ఘనత కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికే దక్కిందని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన సోమవారం ఓ పత్రిక ప్రకటనను విడుదల చేశారు. బీజేపీ పసుపు బోర్డును పదేపదే ప్రారంభించి రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. పసుపు బోర్డు కేంద్రం నిజామాబాద్లో ఉన్నది కేవలం నామమాత్రమేనని, ఆఫీసు కార్యకలాపాలు మాత్రం ఢిల్లీలో జరుగుతున్నాయంటూ విమర్శించారు. ఇలా జరగడం వల్ల జిల్లా పసుపు రైతులకు మేలు జరగదని, గెలిచిన ఐదు రోజుల్లోనే పసుపు బోర్డు తెస్తానని ఎంపీ ధర్మపురి అర్వింద్ బాండ్ పేపర్ రాసిచ్చి మరీ ప్రజలను మభ్యపెట్టారని అన్నారు. పదేళ్ల తరువాత కూడా రైతులు విశ్వసించే విధంగా ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని జీవన్రెడ్డి విమర్శించారు. పసుపు బోర్డు స్థానంలో స్పైసెస్ బోర్డు కార్యాలయాన్ని సాధించానని ఇప్పటి వరకు చెప్పుకున్నారని గుర్తు చేశారు. పసుపు బోర్డు కంటే స్పైసెస్ బోర్డు మేలంటూ ప్రజలను మభ్యపెడుతూ వచ్చారని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. పసుపు బోర్డు కావాలని అ డిగే వారంతా బుద్ధిహీనులని అర్వింద్ గతంలో అన్నారని, ఇప్పుడు పసుపు బోర్డును తానే సాధించానని చెబుతున్నారని పేర్కొన్నారు. అసలు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల పోరాటం ఫలితంగానే నామమాత్రంగానైనా పసుపు బోర్డు వచ్చిందని జీవన్ రెడ్డి అన్నారు. గత ఎన్నికల సమయంలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ప్రకటించారని గుర్తు చేశారు. అయితే ఏడాది గడిచాక కూడా బోర్డు స్థాపన జరగలేదని విమర్శించారు. దీంతో పసుపు రైతుల్లో అసంతృప్తి చెలరేగుతున్న తరుణంలో హడావుడిగా గత జనవరి 14న పసుపు బోర్డును కేంద్ర వాణిజ్య మంత్రి పీయుష్ గోయల్ వర్చువల్గా ప్రారంభించారన్నారు. ఇప్పుడు అదే కార్యాలయాన్ని కేంద్ర మంత్రి అమిత్ షా మరోసారి ప్రారంభించి నవ్వులపాలయ్యారని జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఒక బోర్డుకు ఎన్నిసార్లు ప్రారంభోత్సవాలు చేస్తారని ఆయన ప్రశ్నించారు.

# శోభాయానమానంగా సాగిన జగన్నాథుని రథయాత్ర

- రథాన్ని లాగిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి





**బోధన్, జూన్ 30 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలో మొట్టమొదటిసారిగా సోమవారం నిర్వహించిన జగన్నాధుని రథయాత్ర శోభయానమానంగా సాగింది. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మూలవిరాట్ లకు ప్రత్యేక పూజలు నిర్వహించి జగన్నాధుని రథయాత్రను లాగడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాటాడుతూ, శ్రీకృష్ణుడి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవడంతో పాటు చెడుపై మంచి విజయం ఎప్పుడూ ఉంటుందని గ్రహించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో విద్యకు పెద్దపీట వేయడంతో పాటు ప్రభుత్వ బడులను బలోపేతం చేస్తూ పేద కుటుంబాల విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో బోధన్ నియోజకవర్గ అభివృద్ధి కోసం జగన్నాధుని ఆశీర్వాదంతో నిరంతర కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఇస్కాన్ మందిర నిర్మాణంకు నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని అందించడంతోపాటు అందుకు అయ్యే ఖర్చును పూర్తిగా తానే భరిస్తానని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వివరించారు. ఆయన వెంట బోధన్ ఎసిపి శ్రీనివాస్, పట్టణ సీఐ వెంకట నారాయణ, రూరల్ సీఐ విజయ్ బాబు, అశోకాత్మ సీతాయ్ దాస్, రత్నమయి రాధికా దేవిదాసి, కేశవ కరుణానిధి దాస్, యాదవపతి గోవింద దాస్, నరసింహులు( ప్రభుజీ ), తిమ్మన్న ( ప్రభుజీ ), శివరామ్ ( ప్రభుజీ ), గంగస్వామి ( ప్రభుజీ ), టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, నరేందర్ రెడ్డి, అశోక్, సురేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ సాయిలుతో పాటు అశేష భక్తజన సందోహం పాల్గొన్నారు. ఆచన్ పల్లి అలివేలు మంగమ్మ ఆలయం నుండి బయలుదేరిన రథయాత్ర శివాలయం మీదుగా అంబేద్కర్ చౌరస్తా నుండి టిటిడి కళ్యాణ మండపం చేరుకుంది. టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి.

# నలుగురిపై పిడి యాక్ట్ కేసులు నమోదు..చర్లపల్లి జైలుకు తరలింపు




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 30 (జనంసాక్షి) :** గంజాయి,హత్యాయత్నం,హత్య కేసులలో నిందితులుగా ఉండి ప్రజలను బయభ్రాంతులకు గురి చేస్తున్న నలుగురీ పై పిడి యాక్ట్ అమలు చేసి చర్లపల్లి జైలుకు తరలించినట్లు జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడకు చెందిన బైరెడ్డి వినయ్,ఈర్ల సాయి,వస్తాద్ అఖిల్, నేదూరి రాజేష్ అనే నాలుగురు వ్యక్తులు గతంలో గంజాయి కేసులలో, హత్యాయత్నం కేసులలో, హత్య కేసులలో నిందుతులుగా ఉండి శిక్షలు అనుభవించినారు. వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రానప్పటికి తరచు నేరాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా పై నలుగురు నిందితులు వ్యవహరిస్తున్నందున నిందుతులపై జిల్లా కలెక్టర్ పిడి యాక్ట్ అమలు చేయడానికి ఉత్తర్వులు జారీ చేయగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ,జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాలతో వేములవాడ సిఐ వీరప్రసాద్ బైరెడ్డి వినయ్,ఈర్ల సాయి,వస్తాద్ అఖిల్,నేదూరి రాజేష్‌లకు పిడి యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు అందజేసి నిందుతులని చర్లపల్లి జైలుకు తరలించడం జరిగిందనీ తెలిపారు.

జిల్లాలో ప్రజ లను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు.జిల్లాలో ఉన్న రౌడి షీటర్స్ పై పాత కేసులలో ఉన్న నెరస్థులపై నిత్యం పోలీస్ నిఘా ఉంటుందని,గతంలో పలు కేసులల్లో నిందుతులగా ఉండి తరచు నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు.

### హాస్టల్ అంగన్వాడీల తనిఖీ చేసిన

## జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష



**ముస్తాబాద్ జూన్ 30( జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఆవునూర్ ,గూడెం తుర్కపల్లి, ముస్తాబాద్ హాస్టల్, అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు విద్యార్థులకు అందిస్తున్నటువంటి ఆహారాన్ని తనిఖీ చేసిన జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో, ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యతమైన భోజనాన్ని అందించాలి, కూరగాయలు రోజు మార్కెట్ కు వెళ్లి తాజా కూరగాయలు తీసుకోవచ్చి పరిశుభ్రంగా మంచినీటితో కడిగి ఆహారాన్ని అందించాలని హాస్టల్ వార్డులను అంగన్వాడీ టీచర్లను ఆయామాలను కోరినట్లు తెలిపారు, హాస్టల్ వార్డెన్ శంకర్ ఉన్నారు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్ర బస్సు లేక పిల్లల స్కూల్ బంద్



**ముస్తాబాద్ జూన్ 30( జనంసాక్షి):** ముస్తాబాద్ మండల పోతుగల్ గన్నేవాని పల్లె, సేవాలాల్ తండా నుండి సిరిసిల్లకు ఐదు ట్రిప్పులు గతంలో నడిచేటి ఇప్పుడు రోడ్లు బాగున్న ఎర్ర బస్సు మాత్రం కనబడడం లేదని గ్రామస్తులు రాకపోకలకు దూరమైనా మని ఆవేదన చెందుతున్నారు. ఎర్ర బస్సు లేక పిల్లల చదువులు మానేయ వలసి వస్తుందని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు. శ్రీకాంత్, బిజేపి బిజెపి నాయకులు కోలా కృష్ణ సిరిసిల్ల ఆర్టిసి డిపో మేనేజర్ కు సమస్యను వివరించి వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి సిరిసిల్ల నుండి నామాపూర్ మోడల్ స్కూల్ వరకు ఆర్టిసి బస్సు నడిపిస్తామని హామీ ఇచ్చారు.

### మంత్రి వివేక్ వెంకటస్వామిని సన్మానించిన చక్రధర్ రెడ్డి



**ముస్తాబాద్ జూన్ 30 (జనంసాక్షి):**కార్మిక ఉపాధి కల్పన ,గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి బాధ్యతలు తీసుకున్న సందర్భంలో మంత్రి వివేక్ గారికి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతు రామ్మోహన్ వీరితోపాటు నగర నాయకులు పాల్గొన్నారు.

### ఉత్తమ ప్రతిభ కనబరిచిన

## విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే



**బోధన్, జూన్ 30 ( జనంసాక్షి ) :** ఐఐటీలో 2079 ర్యాంకు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి ప్రణయ్ సాయిని సోమవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అభినందించడంతో పాటు ఘనంగా సన్మానించారు. ఇటీవలే విడుదలైన ఆల్ ఇండియా లెవెల్ ఐఐటి ఫలితాలలో ఉత్తమ ర్యాంకు సాధించిన బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్‌కు చెందిన కారం ప్రణయ్ సాయిని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ప్రణయ్ సాయి బోధన్ పట్టణ మన తెలంగాణ విలేఖరి కారం స్వామి కుమారుడు.

### ఆత్మకూరులో నూతన సిసి రోడ్డు డ్రైనేజీ

## పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**నాగిరెడ్డిపేట్, జూన్ 30 (జనంసాక్షి) :** మండలంలోని పెద్ద ఆత్మకూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో నూతన సీసీ రోడ్డు,డ్రైనేజ్ పనులను గ్రామ కాంగ్రెస్ నాయకులు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎస్సీ సబ్ ద్వారా పదిహేను లక్షల నిధులు మంజూరు చేయడంతో నూతన సిసి రోడ్డు డ్రైనేజీ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు తరపున ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎక్సైజ్ భవన్‌లో నూతన కార్యవర్గ సభ్యుల బాధ్యతల స్వీకరణ వేడుక




**కరీంనగర్ జిల్లా బ్యూరో, జూన్ 30 (జనంసాక్షి) :** పులి నగేష్ గౌడ్ ఎక్సైజ్ భవన్ సెక్రటరీగా, పట్టెం శ్రీనివాస్ ట్రెజరర్‌గా ఎన్నికై, కరీంనగర్‌లోని ఎక్సైజ్ భవనంలో నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఓ విశేష కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పలువురు ప్రముఖులు, సంఘ నాయకులు ఎక్సైజ్ భవన్‌కు విచ్చేసి నూతన అధికారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్ , జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి టీఎన్జీవోల కరీంనగర్ అధ్యక్షుడు ఖాలీచరణ్, కార్యదర్శి అరవింద్, కరీంనగర్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి. శ్రీనివాస్‌రావులు హాజరై కొత్తగా ఎన్నికైన కార్యవర్గాన్ని శాలవలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

**"ఇదేమి యుద్ధం" పుస్తకావిష్కరణ**

ఇటువంటి సందర్భంలోనే ఎక్సైజ్ శాఖకు చెందిన సృజనాత్మకతకు ప్రతీకగా నిలిచిన జనగాని యుగంధర్ రచించిన కవితా సంపుటి "ఇదేమి యుద్ధం" పుస్తకాన్ని మరొక దఫా ఆవిష్కరించారు. ఈ రచనలోని భావోద్వేగాలు, సామాజిక చింతనలు హాజరైన ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలో నూతన నాయకత్వానికి సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెంకట్ , నవాబ్, కిషన్, సుధాకర్ గౌడ్, టీఎన్జీవోల ట్రెజరర్ ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నేతలు అయిన రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మిందర్ సింగ్, ప్రభాకర్ రెడ్డి, రాజేష్ భరద్వాజ్, రమేష్ గౌడ్, అజయ్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ అశోక్ , ఎస్ఐ చిరంజీవి, ఉద్యోగులు బి.కుమార్, జి. రవి, కుమార్ యాదవ్, కమలాకర్ ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసిన పూర్వ విద్యార్థులు



**జమ్మికుంట, జూన్ 30 (జనంసాక్షి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆబాది జమ్మికుంట లో 2024 -25 సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజున నగదు బహుమతి, ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించినటువంటి పూర్వ విద్యార్థులు పింగిలి వెంకట్ రెడ్డి,మార్క విజయప్రకాష్, కాటిపల్లి లింగారెడ్డి, అయితే శ్రీనివాస్, అమృత సురేష్ మాట్లాడుతూ గత పదకొండు సంవత్సరాలుగా ఈ పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తునటువంటి పదవ తరగతి విద్యార్థులకు ప్రతీ సంవత్సరం 10000 రూపాయల నగదు పురస్కారాన్ని అందజేస్తూ వస్తున్నామన్నారు. అలాగే ఈ సంవత్సరము మొదటి మూడు స్థానాల్లో నిలిచిన మైసదీక్షిత, తౌటం అమర్, దొడ్డే అంజనీ వర్మ అనే విద్యార్థులకు నగదు పురస్కారాలతో పాటు సర్టిఫికెట్ ప్రధానం చేశామన్నారు. అలాగే ఈ పాఠశాల విద్యార్థులు భవిష్యత్తులో వారి చదువులకు అయ్యే ఖర్చులు తామే భరిసామని చక్కటి లక్ష్యాలు ఎంచుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తేవాలని అన్నారు.అనంతరం ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, పూర్వ విద్యార్థి అయిన అయిత శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. తదుపరి ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పూర్వ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పద్మ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సదానందం,శ్రీనివాస్,రాజేందర్,విజయలక్ష్మి,,సిబ్బందిశ్రీనివాస్,స్వప్న, విద్యారిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వమే ఇసుక పంపిణీ చేయాలి

- **ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రుసేగం భూమయ్య**




**బాన్సువాడ జూన్ 30 (జనంసాక్షి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను తక్కువ ధరకు ప్రభుత్వమే అందించాలని ఎంఆర్పీయస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రుషేగాం భూమయ్య అన్నారు. ఈ సందర్బంగా ఎంఆర్పీయస్ ఆధ్వర్యంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా పేదలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు చొరువతో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకొనుటకు లబ్ధిదారులకు ఒక అవకాశం వచ్చిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇసుక అనేది చాలా ఖరీదైన వాసులుగా మారిపోయిందని, ఇండ్లు మొదలుకాకముందే ఇసుక ధర అనేది సామాన్యుడికి అందుబాటులో ఉండేదనీ ఇప్పుడు ఇసుక ఒక ఖరీదైన వస్తువుగా మారిపోయిందన్నారు. ఇందిరమ్మ నిర్మాణం మొదలుకు ముందు హాస్టల్ నుండి బిచ్కుంద మండలంలో మొత్తానికి ఒక ట్రాక్టర్ ధర రూ.2 వేల 500 నుండి నాలుగున్నర వేలు, ఐదు వేల వరకూ మారిపోయిందని, ఒక ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి అవసరమైన ఇసుక 20 ట్రాక్టర్లు కావాలని, లబ్ధిదారులకు ఒక్క ఇసుకకు మాత్రమే లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని, పేదవారికి భారంగా మారి కష్టంగా మారిందని, దీనివల్ల వారి జీవితాలు అప్పులపాలై రోడ్డున పడే వారి ప్రమాదం పొంచి ఉంది కావున ఇంకొంచెం వెసులుబాటు కల్పించాలన్నారు. అదేవిధంగా స్టీల్, సిమెంట్ కూడా సబ్సిడీ రూపంలో ఎస్సీలలో పేదవాళ్లను గుర్తించి ఇవ్వాలని ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మద్నూర్ మండల అధ్యక్షులు శంకర్ మాదిగ, పిట్లం మండల అధ్యక్షులు కే. మహిపాల్ మాదిగ, జుక్కల్ మండల ఉపాధ్యక్షులు బాలాజీ, మధు, దిగంబర్, దత్తు, మధుకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ ఎస్కె ఆపన్నహస్తం సేవలు అభినందనీయం



**మంథని,జూన్ 30 (జనంసాక్షి) :** ఆర్ ఎస్కె ఆపన్నహస్తం స్వచ్ఛంద సంస్థ ద్వారా రేండ్ల శారద కుమారస్వామి నేర్పిస్తున్న ఉచిత కుట్టుమిషన్ శిక్షణ శిబిరం కల్వచర్ల గ్రామంలోని మారుతినగర్‌లో సోమవారం 9వ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం మహిళా బ్యాచ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ప్రసన్నకుమారి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ ఆర్.ఎస్.కె ఆపన్న హస్తం సంస్థ ద్వారా మహిళల కోసం చేస్తున్న సేవలను చూసి రేండ్ల శారద కుమారస్వామిని అభినందించారు. వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని ఇంటి చుట్టు పరిసరాలలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని మహిళలకు సూచనలు ఇచ్చారు. ఆరోగ్య సమస్యల గురించి నేనెప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.